క్లుప్తంగా

ఆధార్ నమోదు కేంద్రం పునఃప్రారంభం

లింగాపూర్: మండల కేంద్రంలో గత ఐదు నెలలుగా సాంకేతిక సమస్యలతో మూతపడిన ఆధార్ నమోదు కేంద్రాన్ని తిరిగి ప్రారంభించినట్లు నిర్వాహకుడు బానోత్ రామ్‌ప్రసాద్ శుక్రవారం తెలిపారు. కొత్తగా ఆధార్ పొందాలనుకునే వారితో పాటు రెన్యూవల్, సవరణల కోసం సంప్రదించాలన్నారు. అవకాశాన్ని మండలవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉత్తమ ఎస్సైగా అవార్డు



అవార్డు అందుకుంటున్న ఎస్సై రమేశ్

సిర్పూర్(టి): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిభ కనబర్చిన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఉత్తమ పురస్కారాలను సిర్పూర్(టి) ఎస్సై దీకొండ రమేశ్ అందుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ హేమంత్ సహదేవ్‌రావు బోర్కడే, ఎస్పీ సురేశ్‌కుమార్‌ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

28 నుంచి బాబాసాగర్‌లో క్రీడాపోటీలు

చింతలమానెపల్లి: ఈనెల 28 నుంచి మండలంలోని బాబాసాగర్‌లో వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు అజీమ్ హుస్సేన్ తెలిపారు. మాజీ ఎంపీపీ సయ్యద్ సాబిర్ హుస్సేన్ స్మారకార్థం క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 8688609091, 7569665526 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

క్రికెట్ జెర్సీలు పంపిణీ

లింగాపూర్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కుమారుడు జాటోత్ ధ్రువ జ్ఞాపకార్థం ధ్రువ పౌండేషన్ చైర్మన్, ధ్రువ తండ్రి జాటోత్ రాహుల్ మండల కేంద్రంలో క్రీడాకారులకు క్రికెట్ జెర్సీలు పంపిణీ చేశారు. ఎంపీపీ సవితాప్రేమ్, మండలాధ్యక్షుడు ఆత్రం అనిల్, సర్పంచ్ సుమలత ఈశ్వర్, వినోద్, జాదవ్ రమేశ్, పౌండేషన్ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.


ఉద్యోగాలు పొందిన పూర్వ విద్యార్థులకు సన్మానం



సన్మానిస్తున్న ఎస్సై విజయ్

కెరమెరి: నవోదయ పాఠశాలలో చదివి ఉద్యోగాలు పొందిన ఏడుగురు విద్యార్థులకు శుక్రవారం పాఠశాలలో ఎస్సై గంపుల విజయ్ శాలువాలతో సన్మానం చేశారు. మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో చదివి కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన షేక్ మోసిన్, రామానాంద్‌రాజు నాయక్, వినేష్, రాజేశ్వర్, భీంరావు, వెంకటేశ్, ఆనంద్‌లను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి, తదితరులు ఉన్నారు.

'ప్రజలు సంఘటితమై ధర్మాన్ని కాపాడాలి'



ప్రవచనాలు ఉపదేశిస్తున్న మహరాజ్

కెరమెరి: ప్రజలందరు సంఘటితమై ధర్మాన్ని కాపాడాలని హరిభక్త పారాయణ నారాయణ మహదాపూర్ మహరాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివాలయంలో నిర్వహించిన సంకీర్తన పారాయణంలో ఆయన భక్తులకు ప్రవచనలు ఉపదేశించారు. ధర్మాన్ని కాపాడితే ధర్మమే అందరిని కాపాడుతుందన్నారు. వారంలో ఒక రోజు సమయం కేటాయించి గుడికి వచ్చి సత్సంగ్ చేయాలని పేర్కొన్నారు. ప్రతీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు సంకీర్తన ఉంటుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు బాలాజి, విష్ణు, సోపాన్, బాబు, జగన్, గణేశ్, రామకృష్ణ, శ్రీకాంత్, లక్ష్మణ్, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

స్కావెంజర్‌కు సన్మానం

కెరమెరి: మండలంలోని గోయగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కావెంజర్‌గా విధులు నిర్వహిస్తున్న సుగణమ్మను శుక్రవారం ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. గడిచిన కొన్నేళ్లుగా నెలకు రూ.రెండు వేల భృతితో విధులు నిర్వహిస్తూ సుగుణమ్మ అందరికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. హెచ్ఎం, మండల నోడల్ అధికారి ఆడే ప్రకాశ్, టీచర్లు రమేశ్, విజేశ్, గణేశ్, మురళి, ప్రవీణ్, విజయ, తదితరులు ఉన్నారు.



సిర్పూర్(టి): కోర్టులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మెజిస్ట్రేట్ అజయ్ ఉల్లం



కాగజ్‌నగర్‌రూరల్: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు



కౌటాల: భారతమాత, ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో చిన్నారులు

గణతంత్ర రెపరెపలు!



తిర్యాణి: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో సత్యనారాయణ సింగ్

జిల్లాకేంద్రంతో పాటు అన్ని మండలాల్లో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. జెడ్పీ కార్యాలయంలో సీఈవో రత్నమాల, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కదం సురేశ్, కోర్టు సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్, గాంధీచౌక్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో డీపీవో ఒమర్ హుస్సేన్, ఆర్టీసీ డిపోలో డీఎం శ్రీధర్, తమ నివాసాల్లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, సిర్పూర్(టి) మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో మెజిస్ట్రేట్ అజయ్ ఉల్లంలు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని కాపువాడలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సర్‌సిల్క్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసం, తెలంగాణ తల్లి చౌరస్తా, నవేగాంబస్తీలోని దివంగత పాల్వాయి పురుషోత్తమరావు విగ్రహం, లారీ చౌరస్తా, ప్రజా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు.



ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలో భారతమాత వేషధారణలో విద్యార్థిని



బెజ్జూర్: తహసీల్దార్ కార్యాలయంలో..



ఆసిఫాబాద్: వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు



ఆసిఫాబాద్‌రూరల్: మోతుగూడ పాఠశాలలో..



లింగాపూర్: త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న హెచ్ఎం



చింతలమానెపల్లి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ నాగరాజ్



దహెగాం: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ కవిత



కెరమెరి: వేషధారణలో చిన్నారులు



పెంచికల్‌పేట్: తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



సిర్పూర్(టి): తహసీల్దార్ కార్యాలయంలో..



కౌటాల: తహసీల్దార్ కార్యాలయంలో..



వాంకిడి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ రహీముద్దిన్



కెరమెరి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ షరీఫ్



ఆసిఫాబాద్: ఆర్డీవో కార్యాలయంలో..



ఆసిఫాబాద్: విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..



రెబ్బెన: జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తహసీల్దార్ సమీర్



జైనూర్: మండల పరిషత్ కార్యాలయంలో..

'పసిపాప'కు పెద్ద కష్టం

- ఆపన్నహస్తం కోసం తల్లిదండ్రుల ఎదురుచూపులు

రెబ్బెన: ఏడు నెలల చిన్నపాపకు పెద్ద కష్టం వచ్చింది. ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న చిన్నారికి వైద్యం చేయించే ఆర్థిక స్థోమత లేక తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని నారాయణపూర్‌కు చెందిన వేమునూరి పవన్ కల్యాణ్ –శారదలు వ్యవసాయం, కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి ఏడు నెలల కూతురు దాత్రి ఉంది. వారం రోజుల క్రితం పాపకు విరోచనాలు కాగా మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పాపకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు రక్తంలో ఇన్‌ఫెక్షన్ ఉందని కరీంనగర్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడి వైద్యులు సైతం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు పంపించారు. ప్రస్తుతం చిన్నారి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. వారం రోజుల వ్యవధిలోనే పాప వైద్యం కోసం తల్లిదండ్రులు రూ. 4 లక్షల వరకు ఖర్చు చేశారు. చిన్నారి గుండెవాపు, గుండె ఇన్‌ఫెక్షన్, రక్తం ఇన్‌ఫెక్షన్, న్యూమోనియాతో బాధపడుతుందని, పూర్తిగా కోలుకోవాలంటే ఇంకా రూ. 10 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. ఇప్పటికే రూ.3లక్షల వరకు అప్పులు చేశామని, పాపకు వైద్యం చేయించే ఆర్థిక స్థోమత లేదని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఆసుపత్రి బెడ్‌పై ప్రాణాలతో పోరాడుతున్న చిన్నారిని కాపాడుకునేందుకు తల్లిదండ్రులు ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి

ఎవరైనా దాతలు సాయం చేయాలనుకుంటే..

గూగుల్ పే, ఫోన్‌పే నంబర్లు 6300624316 (పవన్ కల్యాణ్), 6301816857 (వంశీకృష్ణ),
వేమునూరి పవన్ కల్యాణ్
అకౌంట్ నంబర్ 62275966728, ఎస్‌బీఐ
ఐఎఫ్ఎస్‌సీ: ఎస్‌బీఐఎన్0021035,
గోలేటి బ్రాంచ్

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

వాంకిడి: మండలంలోని కనర్‌గాం గ్రామపంచాయతీ పరిధిలో గల రోహినిగూడ, చిలాటిగూడ, సల్పలగూడ గ్రామాల్లోని యువకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుమారు 30 మంది యువకులు పార్టీలోకి చేరినట్లు పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు జీవన్, నాయకుడు జాడి ప్రవీణ్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ నాయకత్వంలో కార్యకర్తలకు అన్ని వేళల అండగా ఉంటామని పేర్కొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న యూత్ నాయకులు

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

దహెగాం: మండలంలోని ఖర్జీ గ్రామంలో అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. రేంజ్ అధికారి నిజాముద్దీన్ మాట్లాడుతూ పులి దాడిలో మృతి చెందిన పశువులకు అటవీశాఖ ఆధ్వర్యంలో తక్షణ సహాయంగా రూ.5వేలు అందజేస్తామని, పశువైద్యాధికారి పంచానామా అనంతరం పూర్తి పరిహారం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది పులి దాడిలో మృతి చెందిన రాంపూర్, ఖర్జీ, లోహా, దిగిడ గ్రామాలకు చెందిన పశువుల యజమానులకు పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ తాళ్లపల్లి రామారావు, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీధర్‌చారి, ఎఫ్ఎస్‌వోలు రవి, బాబు, సర్పంచ్‌లు సంజీవ్, రాజన్న పాల్గొన్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్: వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని ఎఫ్‌బీవో మురళి అన్నారు. శుక్రవారం మండలంలోని సులుగుపల్లి గ్రామంలో అటవీశాఖ ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వన్య ప్రాణులకు హాని కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

యువత క్రీడల్లో రాణించాలి



పోటీలు ప్రారంభిస్తున్న కృష్ణారావు

కౌటాల: గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని జెడ్పీ ఇన్‌చార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో కోనేరు యువసేన ఆధ్వర్యంలో సురేశ్ స్మారక జీపీ లెవల్ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువకుల్లో క్రీడా నైపుణ్యాలు ఉన్నాయని, వాటిని వెలికితీసేందుకు క్రీడాపోటీలు నిర్వహించాలన్నారు. ఎంపీపీలు విశ్వనాథ్, డుబ్బుల నానయ్య, సర్పంచ్ వొజ్జల మానిక్, మండల కోఆప్షన్ సభ్యుడు అజ్మత్, నాయకులు మధుకర్, రవీందర్‌గౌడ్, తిరుపతి, గోపాల్, శ్రీనివాస్, రాంచందర్ పాల్గొన్నారు.

సంస్థ పురోభివృద్ధికి పాటు పడాలి



గోలేటిలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఏరియా జీఎం రవి ప్రసాద్



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న సింగరేణి అధికారులు

రెబ్బెన: వృత్తి పట్ల నిబద్ధతతో పని చేస్తూ సంస్థ పురోభివృద్ధికి ప్రతీ ఉద్యోగి పాటు పడాలని బెల్లంపల్లి ఏరియా జీఎం రవి ప్రసాద్ అన్నారు. గోలేటి టౌన్‌షిప్‌లోని భీమన్న స్టేడియంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీఐఎస్ఎఫ్, ఎస్అండ్‌పీసీ, వివిధ పాఠశాలల విద్యార్థుల గౌరవ వందనాన్ని జీఎం స్వీకరించారు. అనంతరం ఏరియాలో ఎంపికైన ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. జీఎం మాట్లాడుతూ ఏరియాను ఉత్పత్తిలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎస్‌వోటూజీఎం నరేందర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.